ప్రజల చేతిలో
www.ayudamdaily.com
# ఆయుధం
The Common People's Voice
మంగళవారం | జూన్ 30, 2026 | సంపుటి : 7 | సంచిక : 28 | పేజీలు : 2

## జీడబ్ల్యూఎంసీ నూతన కమిషనర్‌గా టి.వెంకన్న బాధ్యతలు

వరంగల్, ఆయుధం:



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) నూతన కమిషనర్‌గా టి.వెంకన్న సోమవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



# టార్గెట్.. కార్పొరేషన్

## గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో కమలం జెండా ఎగరాలి





- వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు గ్రేటర్ ఎన్నికలు సెమీఫైనల్స్
- వికసిత్ వరంగల్... వికసిత్ తెలంగాణ మన నినాదం
- రాహుల్ గాంధీ పార్ట్ టైం పొలిటీషియన్
- రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు చూశాం
- కాంగ్రెస్ డీఎన్ఏలోనే అవినీతి ఉంది
- బీజేపీని ప్రతీ ఇంటికి తీసుకెళ్లడమే ముందున్న లక్ష్యం
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్
- వరంగల్‌లో బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశం

(వరంగల్, ఆయుధం)

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పీఠంపై బీజేపీ గురి పెట్టింది. గ్రేటర్ ఎన్నికల్లో కమలం జెండా ఎగరాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేర్కొన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికలకు గ్రేటర్ ఎన్నికలు సెమీ ఫైనల్స్‌గా ఆయన పేర్కొన్నారు. వికసిత్ వరంగల్.. వికసిత్ తెలంగాణ నినాదంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సోమవారం వరంగల్ మహానగరంలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు చేశారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలే టార్గెట్‌గా పనిచేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బూత్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఈరోజు రాష్ట్రంగా ఉందంటే అది సర్దార్ వల్లభాయి పటేల్ కృషి అని అన్నారు.

ప్రజల ఉత్సాహం చూస్తుంటే.. 2028లో తెలంగాణ బీజేపీ అధికారం ఖాయమని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ఎటువంటి లాభపేక్ష లేకుండా బిజెపి సహకరించిందని గుర్తు చేశారు. మేం ప్రతిపక్షంలో ఉంటే ప్రజల కోసం పోరాడుతామని.. మేము అధికారంలో ఉంటే ప్రజల కోసం పనిచేస్తామని వెల్లడించారు. ప్రతి ఇంటికి బీజేపీని తీసుకెళ్లడమే మీ ముందున్న ప్రధాన కర్తవ్యం అని హితబోధ చేశారు. రాహుల్ గాంధీ పార్ట్ టైమ్ పొలిటీషియన్ అని.. బీజేపీ ప్రతి కార్యకర్త ఫుల్ టైమ్ పొలిటీషియన్ అని నితిన్ నబిన్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచకాలు చూశామని.. వాళ్ళు కేవలం కుటుంబం కోసమే పనిచేశారు... ప్రజల కోసం పనిచేయలేదని విమర్శించారు. అందుకే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారన్నారు. కానీ.. హామీలు ఇవ్వడం, మర్చిపోవడం కాంగ్రెస్ నినాదంగా మారిందని పేర్కొన్నారు. హామీలు ఇవ్వడము మర్చిపోవడంను ఈ మూడేళ్ళు చూశామని తెలిపారు. కేంద్రప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఇంటికి చేర్చాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి ఏటీఎంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు బిజెపి శ్రేణులు చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై బీజేపీ కార్యకర్తలు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడితే డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందని అన్నారు. మాజీ ప్రధాని పీవీకి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవం ఇవ్వలేదని.. పైగా ఆయనను అవమానించిందన్నారు. కాంగ్రెస్ పీవీని అవమానిస్తే...బీజేపీ భారత రత్న ఇచ్చి గౌరవించిందని గుర్తు చేశారు. కరోనా టైంలో 80 కోట్లమందిని రక్షించిన ఘనత ప్రధానమంత్రి మోడీది అని నితిన్ నబీన్ పేర్కొన్నారు. ఉగ్రవాదులు చొరబాడకుండా సర్జికల్ స్ట్రైక్ రూపంలో బీజేపీ ప్రభుత్వం పనిచేసిందన్నారు. దేశాన్ని సురక్షితంగా ఉంచడంలో బిజెపి కృషిచేసిందన్నారు. గత బీఆర్ఎస్ తప్పులను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని.. కాంగ్రెస్ డీఎన్ఏలోనే అవినీతి ఉందని విమర్శించారు. మత ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది... దాన్ని మేము ఒప్పుకోబోమన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీతో స్థానికులకు ఉద్యోగవకాశాలు వస్తున్నాయని తెలిపారు.

### గ్రేటర్‌పై కమలం జెండా..

గ్రేటర్ వరంగల్ మునిసిపల్ (మిగతా 2 లో..)



## అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లిస్తాం

2 లో

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్, ఆయుధం: వరంగల్ తూర్పు లో పనిచేసే అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. సోమవారం హనుమకొండలోని ఆయన నివాసంలో కొండా మురళీధర్ రావును జర్నలిస్ట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## నిర్మాణాత్మక పోరాటాలను పెంపొందించాలి

### కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యత పెరగాలి

- ఎంసిపిఐ(యు) ఏకీకరణ రాష్ట్ర నిర్మాణ సదస్సులో జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

వరంగల్, ఆయుధం:

పాలకుల వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా నిర్మాణాత్మక ఉద్యమాలను చేపట్టాలని ఆ దిశలో వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యతను పెంపొందించాలని ఎంసిపిఐ(యు) జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు. సోమవారం ఎం సి పి ఐ (యు) ఏకీకరణ రాష్ట్ర నిర్మాణ సదస్సు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్య అధ్యక్షతన వరంగల్ లోని అల్పాహారం కన్వెన్షన్ హాల్లో జరిగింది.





2 లో



## అదనపు డీసీపీ పనితీరు అభినందనీయం

- పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ, ఆయుధం:** అడిషనల్ డీసీపీ పనితీరు అభినందనీయమని వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ శాఖ లో సుదీర్ఘ కాలంగా వివిధ హోదాల్లో పని ప్రస్తుతం వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ హోదా లో మంగళవారం పదవి విరమణ చేస్తున్న అడిషనల్ డీసీపీని పరిపాలన విభాగం సిబ్బంది స్థానిక కేయుసి ప్రాంతంలోని వి. యం. కళ్యాణ వేదికలో ఏర్పాటు ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని పదవీవిరమణ చేస్తున్న అడిషనల్ డీసీపీ ని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిబ్బందికి సంబంధించి శాఖపరమైన సమస్యలపై తక్షణమే స్పందించడంతో పాటు తనను సంప్రదించి వాటిని త్వరిత గతిన పరిష్కరించి సిబ్బందికి సత్వరమే న్యాయం అందించేవాడని, అప్పగించిన పనులను సమర్ధవంతంగా నిర్వహించడంలో అడిషనల్ డీసీపీ రవి ప్రత్యేకతని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమం ఏ. ఓ సంపత్ కుమార్, సూపరింటెండెంట్లు రమేష్, యాకుబ్ బాబా, సంధ్య, వహీద్, గిరి,పూజితతో పాటు సీపీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట

- పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా కల్యాణ లక్ష్మి
- కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా 116 రూపాయల ఆర్థికసాయం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

2 లో




## టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- కొత్త సిలబస్‌కు అనుగుణంగా విద్యాబోధన చేయాలి
- రాబోయే రెండు దశాబ్దాలు విద్యారంగం కీలకం
- తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. కిష్టారెడ్డి
- మాస్టర్ జి కళాశాలలో డిగ్రీ&పీజీ సిలబస్ పై అవగాహన సదస్సు

2 లో

## ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో ఉండొద్దు

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- 281 అర్జీలు స్వీకరణ



**హనుమకొండ, ఆయుధం:** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉండకుండా సత్వర చర్యలు చేపట్టి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. తమ సమస్యలను లిఖితపూర్వకంగా వివరించిన ప్రజల అర్జీలను పరిశీలించిన కలెక్టర్, వాటిని వెంటనే సంబంధిత శాఖలకు పంపించి నిర్దేశిత గడువులోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ప్రజలు మొత్తం 281 అర్జీలు సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి పోర్టల్‌లో నమోదైన దరఖాస్తులు అనవసరంగా పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రతి తహసీల్దార్ తమ పరిధిలోని పెండింగ్ దరఖాస్తులను నిరంతరం సమీక్షించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.

హనుమకొండ ఆర్డీవో, పరకాల మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్లతో వర్చువల్ విధానంలో నిర్వహించిన సమీక్షలో ప్రజావాణి ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో శ్రీనివాస్, డీఆర్డీవో మేన శ్రీను, సీపీవో సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సీపీగా శ్వేత

- సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగానికి సన్‌ప్రీత్ సింగ్ బదిలీ

హనుమకొండ, ఆయుధం; వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బదిలీ అయ్యారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఆయన స్థానంలో 2012 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి ఎన్. శ్వేతను వరంగల్ కొత్త సీపీగా నియమించారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్ నార్త్ రేంజ్ జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.



# పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట

- పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా కల్యాణ లక్ష్మి
- కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా 116 రూపాయల ఆర్థికసాయం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘనపూర్, ఆయుధం:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ పథకాల అమలు జరగాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ధర్మసాగర్ మండలానికి సంబంధించిన 26మంది కల్యాణ లక్ష్మిషాదీ ముబారక్ లబ్ధిదారుల కు, 39 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 14లక్షల 25వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన భూక్య వసంత అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి ని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే ముప్పారం గ్రామంలో రెండు అంగన్వాడీ భవనాల నిర్మాణానికి మంజూరు పత్రాన్ని స్థానిక సర్పంచ్ కి అందజేశారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పథకం ఒక గొప్ప పథకం అని అన్నారు. పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి పథకం కొంత ఆర్థిక వెసులుబాటును కల్పిస్తున్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఇంట్లో ఆడపిల్ల పెళ్లి చేయాలి అంటే తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కానీ ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఒక లక్ష 116 రూపాయలు ఎంతో భరోసా ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో రైతు సంక్షేమపైన, మహిళా సంక్షేమం పైన ప్రత్యేకించి పేద వర్గాల సంక్షేమం పైన దృష్టి పెట్టి కొత్తగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ షాపుల ద్వారా పేద వర్గాలకు సన్నబియ్యాన్ని పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం పైన అప్పుల భారం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి గారు పేద వర్గాల సంక్షేమనికి, సంక్షేమ పథకాల అమలుకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు పెళ్లి జరిగిన వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న 3 నెలలలో ప్రాసెస్ పూర్తి అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గాని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల విషయంలో గాని, సీఎంఆర్ఎఫ్ విషయంలో గానీ, ఇతర ప్రభుత్వ పథకాల విషయంలో గాని ఎవరు కూడా ఒక్క రూపాయి వేరే వారికి ఇవ్వవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడివో, వివిధ గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.



## జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌గా టి.వెంకన్న బాధ్యతలు



**వరంగల్, ఆయుధం:** ఇటీవల గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కమిషనర్‌గా నియమితులైన టి. వెంకన్న సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు నగరానికి చేరుకున్న కమిషనర్‌కు జీడబ్ల్యూఎంసీ ఉన్నతాధికారులు మడికొండ గ్రాండ్ ఎంట్రన్స్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ టి.వెంకన్న వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి తీర్థప్రసాదం, శేషవస్త్రాలను సమర్పించారు. తదనంతరం హనుమకొండలోని ఐడీఓసీ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, నగర పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజలకు సమర్థవంతమైన పౌర సేవల అందింపుపై చర్చించారు. కొత్త కమిషనర్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.




## టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

- కొత్త సిలబస్‌కు అనుగుణంగా విద్యాబోధన చేయాలి
- రాబోయే రెండు దశాబ్దాలు విద్యారంగం కీలకం
- తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. కిష్టారెడ్డి
- మాస్టర్ జి కళాశాలలో డిగ్రీ&పీజీ సిలబస్ పై అవగాహన సదస్సు

**హనుమకొండ, ఆయుధం:** అధ్యాపకులు ఎప్పటికప్పుడు నూతన సిలబస్ ను అవగాహన చేసుకుంటూ విద్యార్థులు అద్భుతంగా వాళ్ళు ఉద్యోగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. కిష్టారెడ్డి అన్నారు. హనుమకొండలోని మాస్టర్జీ డిగ్రీ పీజీ కళాశాలలో నూతన 202627 సంవత్సరం డిగ్రీ పీజీ సిలబస్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. కిష్టారెడ్డి మాట్లాడుతూ... డిగ్రీ దండగ కాదు... పండుగ అని రాబోవు రెండు దశాబ్దాలు విద్యారంగం చాలా కీలకం అన్నారు.. కొత్తగా కొన్ని కోర్సులు తీసుకురావడం జరిగిందని ట్రెండింగ్ సబ్జెక్ట్స్ తీసుకురావడం జరిగిందని ప్రతి అధ్యాపకులు కొత్త సమాచారాన్ని నూతన సిలబస్ కు అనుగుణంగా అవగాహన పరుచుకుంటూ ముందుకు సాగాలని అలాగే కొత్త టెక్నాలజీని పునికిపుచ్చుకోవాలని అన్నారు. మాస్టర్ జీ విద్యాసంస్థల చైర్మన్ సంఘం రెడ్డి సుందర్ రాజ్ మాట్లాడుతూ.... అధ్యాపకులు ఎప్పటికప్పుడు నూతన సిలబస్ ను అవగాహన చేసుకుంటూ విద్యార్థులు అద్భుతంగా వాళ్ళు ఉద్యోగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు.. అలాగే కళాశాలలకు విశ్వవిద్యాలయం కు అనుసంధానం ఉండాలని అన్నారు. కొత్త కోర్సులు వచ్చినప్పుడు అవగాహన సదస్సు నిర్వహించుకోవాలని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఓఎస్డి ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... కొత్త సిలబస్ ను ఫ్రేమ్ చేయడంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి ఎన్నో సలహాలు ఇవ్వడం కూడా జరిగింది అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ప్రోలరామ్ మాట్లాడుతూ విద్యా సంస్థలు, వివిధ సంస్థలతో అనుసంధానం ఉండాలి అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రెటరీ సంగం రెడ్డి అచ్యుత్ రాజ్, విశ్వరాజ్, ధనరాజ్, లక్ష్మీ నరసింహారావు, సూర్యనారాయణ, ధనలక్ష్మి, స్రవంతి, శ్రీనివాస్, అశోక్, అనురాధ, వివిధ కళాశాలల అధ్యాపకులు, ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

## సంఘటితంగా పనిచేసి నగరాభివృద్ధికి కృషి చేద్దాం

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న
- వర్షా కాల సన్నద్ధత, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులకు దిశానిర్దేశం

**వరంగల్, ఆయుధం:** సంఘటితంగా పనిచేస్తూ గ్రేటర్ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులకు సూచించారు. సోమవారం కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరం ఎక్కడా ముంపునకు గురికాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగాలు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. కార్పొరేషన్ సమర్థవంతమైన నిర్వహణకు ఆదాయ వనరులు అత్యంత కీలకమని పేర్కొన్న కమిషనర్, రెవెన్యూ వసూళ్లలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల సుస్థిర నిర్వహణకు పన్నుల వసూళ్లు ఆయువుపట్టులాంటివని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) తర్వాత రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరమైన గ్రేటర్ వరంగల్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారుల సంపూర్ణ సహకారం అవసరమని పేర్కొన్నారు. ఉద్యోగులకు విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఎదురైతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, నగరాభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో సందర్శనలు చేస్తూ, శాఖల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించి పనితీరును పరిశీలిస్తామని తెలిపారు. గ్రేటర్ వరంగల్‌ను పరిశుభ్ర, ప్రణాళికాబద్ధ, ప్రజానుకూల నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. అంతకుముందు కమిషనర్ చాంబర్‌లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ, నగరాభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పాత్రికేయుల సూచనలు, సలహాలను స్వీకరిస్తూ వారి సహకారంతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజావాణిలో భాగంగా స్వీకరించిన వినతుల పరిష్కారానికి సూచనలు చేశారు.

## శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం



**వరంగల్, ఆయుధం:** వరంగల్ శ్రీరంగనాయక స్వామి ఆలయంలో సోమవారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును దేవాలయ చైర్మన్ గోషికొండ శకుంతల సుధాకర్, ధర్మకర్తలు నీలం అరుణ శ్రీనివాస్, పల్లకొండ రాజమణి రమేష్, పిట్టల కోటేశ్వర్, మేడుకుర్తి లోకేష్ దంపతుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యుల వేద మంత్రములతో పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూర్వపు కో కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు వసంత, భక్తులు చిలుకూరి భరత్, రమ్యకృష్ణ, దేవర శ్రీనివాస్, సుజాత, సకినాల మహేష్, స్వాతి, నీలోజు శ్రీనివాస్, అరుణ, ఓని సదానందం, రజిత, మాదగాని సురేందర్, సరోజన, నల్లగొండ సమ్మక్క, శ్రీరాముల పుష్పలీల, గోకికార్ మమత తదితరులు సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొన్నారు.

## టార్గెట్ కార్పొరేషన్

(మొదటి పేజీ తరువాయి..)

కార్పొరేషన్ ఎన్నికలలో కమలం జెండా ఎగరాలని నితిన్ నబిన్ పేర్కొన్నారు. 2028లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు జీడబ్ల్యూఎంసీ ఎన్నికలు సెమీఫైనల్స్ గా అభివర్ణించారు. వికసిత్ వరంగల్... వికసిత్ తెలంగాణ మన నినాదం.. అని.. అభ్యర్థుల గురించి ఆలోచించకండి.. బిజెపి జెండాను పట్టే అభ్యర్థులనే గెలిపించాలని కోరారు. భారతదేశంలో ఇప్పుడు కమలం వికసిస్తుంది.. బల్దియా ఎన్నికలతో సహా వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం వికసిస్తుంది అని నితిన్ నబీన్ పేర్కొన్నారు.

### భద్రకాళి అమ్మవారికి పూజలు

బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ఓరుగల్లు భద్రకాళి మాత సన్నిధిలో అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం, వరంగల్ జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధించాలని వారు అమ్మవారిని ప్రార్థించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు జాతీయ అధ్యక్షులకు తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. నితిన్ నబిన్ కు జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అమ్మవారి పాదాల చెంత ప్రత్యేక పూజలు నిర్వహించిన ఖడ్గాన్ని బహూకరించి ఘనంగా సత్కరించారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ ఇండ్లు ఇస్తాం

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



**వరంగల్, ఆయుధం:** వరంగల్ తూర్పు లో పనిచేసే అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. సోమవారం హనుమకొండలోని ఆయన నివాసంలో కొండా మురళీధర్ రావును జర్నలిస్ట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన జర్నలిస్టులందరికీ ఇవ్వాలని కొండా మురళీధర్ రావును జర్నలిస్ట్ ప్రతినిధులు కోరారు. కాగా దానికి స్పందించిన ఆయన అర్హులైన వారందరికీ ఇస్తానని ప్రకటించారు. ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని, సీనియార్టీ బేస్ మీద ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జర్నలిస్టులు పారదర్శకంగా పనిచేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు జర్నలిస్టులు తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జర్నలిస్టుల సంఖ్య చాలా కనబడుతుందని.. కానీ ఆ మేరకు వార్తా కథనాలు కనబడడం లేదని ఆయన అన్నారు. ఇక నుంచైనా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేలా జర్నలిస్టులు కృషి చేయాలని కోరారు. త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ప్రతినిధులు కోరుకొప్పుల నరేందర్, జక్కు విజయ్, కందుల శ్రీధర్, జన్మ స్వామి, విజయన్, హరీష్, బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## నితిన్ నబిన్‌కు వన్నాల సత్కారం

**వరంగల్, ఆయుధం;** విజయ సంకల్ప సమ్మేళనం సభలో బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ శాలువాతో సత్కరించారు. హన్మకొండ జిల్లా వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన సభకి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జాతీయ ఓబీసీ మోర్చ అధ్యక్షుడు రాజ్య సభ సభ్యులు లక్ష్మణ్ పాల్గొన్నారు. జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తోందని ఆరోపించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి కేవలం డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఉద్ఘాటించారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటాలని, 2028లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త సమన్వయంతో కష్టపడి పనిచేయాలని సూచించారు. సమావేశంలో రేఖ గుప్తా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, మాజీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి, గంట రవి కుమార్, మాజీ శాసనసభ్యులు, జిల్లా పదాధికారులు జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

- వరదల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు




**ములుగు, ఆయుధం:** వర్షాకాలంలో సంభవించే భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తుగా పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, విపత్తు నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలోని కుటుంబాలను ముందుగానే గుర్తించి వారికి మూడు నెలలకు సరిపడే రేషన్ బియ్యాన్ని జూలై నెలలోనే అందుబాటులో ఉంచాలని, గ్రామాల పరిధిలో ముంపునకు గురయ్యే గృహాలను పంచాయతీ కార్యదర్శులు ముందుగానే గుర్తించి జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, ముందస్తుగా గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

జిల్లాలోని లోతైన లో లెవెల్ కల్వర్టులు, వాగులు, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, ప్రమాదకర మార్గాలను ముందుగానే గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాలు కురిసే సమయంలో స్థానిక రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేస్తూ ప్రజలకు ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు. ఆకస్మికంగా నీటి ప్రవాహాలు పెరిగే ప్రాంతాల్లో పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, స్థానిక సంస్థల సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ రవాణాకు అంతరాయం కలగకుండా, ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ముప్పు ఏర్పడే పరిస్థితుల్లో పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించి, అక్కడ తాగునీరు, ఆహారం, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, బ్లీచింగ్, సున్నం, యాంటీ లార్వా మందులు వంటి అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. డీడీఆర్ఎఫ్ బృందాలు మేడారం, ఏటూరు నాగారం ప్రాంతాల్లో సిద్ధంగా ఉండాలని, పడవలు, లైఫ్ జాకెట్లు, నైలాన్ రోప్స్, ఇతర సహాయక సామగ్రిని అవసరమైన మండల కేంద్రాలలో వికేంద్రీకరణ విధానంలో ముందుగానే అందుబాటులో ఉంచాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ వర్షాకాలంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, పరిస్థితులు ఎదురైన వెంటనే జిల్లా, మండల స్థాయి అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, సమాచార వ్యవస్థ బలోపేతం కోసం ప్రత్యేక కమ్యూనికేషన్ గ్రూపులు ఏర్పాటు చేయాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమంలో పారిశుద్ధ్య చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, జలపాతాలు ఉధృతంగా ప్రవహించే సమయంలో పర్యాటకులను అనుమతించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్, డి.ఎస్.పి రవీందర్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణాత్మక పోరాటాలను పెంపొందించాలి

- కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యత పెరగాలి
- ఎంసిపిఐ(యు) ఏకీకరణ రాష్ట్ర నిర్మాణ సదస్సులో జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్




**వరంగల్, ఆయుధం:** పాలకుల వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా నిర్మాణాత్మక ఉద్యమాలను చేపట్టాలని ఆ దిశలో వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యతను పెంపొందించాలని ఎంసిపిఐ(యు) జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ పిలుపునిచ్చారు. సోమవారం ఎం సి పి ఐ (యు) ఏకీకరణ రాష్ట్ర నిర్మాణ సదస్సు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్య అధ్యక్ష వర్గంగా వరంగల్ లోని అల్పాహారం కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా ప్రారంభ సూచకంగా పార్టీ పతాకాన్ని పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం దేశం వెలిగిపోతుంది అని ప్రచార ఆర్భాటం చేస్తూ ఆచరణలో ఆకలి దారిధ్యం ఆత్మహత్యలు పెంచి పోషిస్తున్నాడని ధరల నియంత్రణ అదుపులో లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ అశాంతిని రేకెత్తిస్తూ ధరల పెరుగుదలకు కారణం అవుతున్న అభివృద్ధి చెందుతున్న దేశాల శత్రువు అమెరికా ట్రంపు విధానాలకు దాసోహమై సామ్రాజ్యవాదం అనుకూల పాలనతో దేశాన్ని ప్రజలను అధోగతి పాలు చేస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ లాంటి బూర్జువా భూస్వామ్య పెట్టుబడుదారి పాలక పార్టీలకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టాలని ఈ క్రమంలో ఎం సి పి ఐ యు లో వచ్చిన విభేదాలతో చీలిన గ్రూపులన్నీ ఐక్యంగా పార్టీగా కొనసాగుతాయని అదే దిశలో ఇతర పార్టీలను సైతం ఐక్యం చేయుటకు శక్తివంతం లేకున్న కృషి చేయాలని అందుకు పోరాటాలు దిక్సూచిగా నిలుస్తాయని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పార్టీ ఏకీకరణ తీర్మానాన్ని పార్టీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మోర్తాల చందర్ రావు ప్రతిపాదించగా రాష్ట్ర కార్యదర్శి బలపరచగా సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేసేందుకు ఈ ఏకకాలం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

Edited, Printed, Published and Owned by V.P.CHANDER. On Behalf of VNR MEDIA. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695